నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**61వ సెక్యూరిటీ కాన్ఫరెన్స్**

61వ మ్యూనిక్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్ జర్మనీలోని మ్యూనిచ్ నగరం వేదికగా ఫిబ్రవరి 14 నుంచి 16 వరకు నిర్వహించారు. ప్రపంచదేశాల నుంచి రక్షణ, భద్రతా నిపుణులు, రాజకీయ నాయకులు, సైనికాధిపతులు ఈ సమావేశంలో పాల్గొని భద్రతాపరమైన సవాళ్ల గురించి చర్చిస్తారు. ఈ సమావేశం 1963 నుంచి ఏటా ఫిబ్రవరిలో జర్మనీలోని బవేరియాలోని మ్యూనిచ్ నగరంలో నిర్వహిస్తున్నారు.



# ‘ఆస్కార్’మైన చిత్రాలు

## 97వ అకాడమీ అవార్డుల ప్రదానోత్సవం

**ప్రపంచ సినీ రంగంలో అత్యున్నత పురస్కారం ఆస్కార్ అవార్డ్. 97వ ఆస్కార్ ప్రదానోత్సవం మార్చి 2న (భారత కాలమానం ప్రకారం మార్చి 3న) అమెరికా లాస్ ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్లో జరిగింది. 23 విభాగాల్లో అవార్డులను ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ‘కానన్ ఓబ్రియాన్’ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ‘నమస్కార్... నాస్తే కే సాథ్ ఆస్కార్ కర్ రహే హై ఆప్ లోగ్ (నమస్కారం... మీకు అక్కడ ఉదయం కాబట్టి అల్పాహారం తింటూ ఆస్కార్ ఫంక్షన్‌ను చూస్తున్నారనుకుంటున్నా) అని భారతీయులను ఉద్దేశించి హిందీలో మాట్లాడారు.**



**విజేతలు– 2025**

- ఉత్తమ చిత్రం– అనోరా
- ఉత్తమ నటుడు– ఆడ్రియన్ బ్రాడీ (ది బ్రూటలిస్ట్)
- ఉత్తమ నటి– మైకీ మ్యాడిసన్ (అనోరా)
- ఉత్తమ దర్శకుడు– సీన్ బేకర్ (అనోరా)
- ఉత్తమ సహాయ నటి– జో సల్దానా (ఎమిలియా పెరెజ్)
- ఉత్తమ సహాయ నటుడు– కీరన్ కల్కిన్ (ఎ రియల్ పెయిన్)
- ఉత్తమ అంతర్జాతీయ చలన చిత్రం– ఐయామ్ స్టిల్ హియర్
- ఉత్తమ డాక్యుమెంటరీ ఫీచర్ ఫిల్మ్– నో అదర్ ల్యాండ్
- ఉత్తమ ఒరిజినల్ స్క్రీన్ ప్లే– అనోరా, సీన్ బేకర్
- ఉత్తమ అడాప్టెడ్ స్క్రీన్ ప్లే– కాంక్లేవ్, పీటర్ స్ట్రాగన్
- ఉత్తమ ఒరిజినల్ స్కోర్– ది బ్రూటలిస్ట్, డేనియల్ బ్లూంబర్గ్ స్కోర్
- ఉత్తమ ఒరిజినల్ గీతం– ఎల్ మల్, ఎమిలియా పెరెజ్
- ఉత్తమ యానిమేటెడ్ ఫీచర్ ఫిల్మ్– ఫ్లో
- ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్– డ్యూన్: పార్ట్ 2
- ఉత్తమ కాస్ట్యూమ్ డిజైన్– విక్‌డ్, పాల్ టేజ్వెల్
- ఉత్తమ సినిమాటోగ్రఫీ– ది బ్రూటలిస్ట్, లాల్ క్రాలీ
- ఉత్తమ డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్– ది ఓన్లీ గర్ల్ ఇన్ ద ఆర్కెస్ట్రా
- ఉత్తమ సౌండ్– డ్యూన్: పార్ట్ 2
- ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్– విక్‌డ్
- ఉత్తమ మేకప్ అండ్ హెయిర్ స్టైలింగ్– ది సబ్ స్టాన్స్
- ఉత్తమ ఫిల్మ్ ఎడిటింగ్– అనోరా, సీన్ బేకర్
- ఉత్తమ లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్– ఐయామ్ నాట్ ఎ రోబోట్
- ఉత్తమ యానిమేటెడ్ షార్ట్ ఫిల్మ్– ఇన్ ద షాడో ఆఫ్ ది సైప్రస్

**విశేషాలు**

**అనోరా**

- ధనవంతుడైన యువకుడు, ఓ వేశ్య మధ్య సాగే ఈ కథకు ఉత్తమ చిత్రం సహా ఐదు కీలక విభాగాల్లో అవార్డు దక్కింది. అమెరికన్ ఫిల్మ్ మేకర్, ఈ చిత్ర దర్శకుడు సీన్ బేకర్ ఒకేసారి నాలుగు అవార్డులు అందుకొని చరిత్ర సృష్టించారు. ఉత్తమ చిత్రం, నటి, దర్శకుడు, స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్ విభాగాల్లో పురస్కారాలు గెలుచుకున్నారు. ఆస్కార్ చరిత్రలో ఒకే సినిమాకు నాలుగు అవార్డులు సాధించిన ఒకే ఒక్కడు సీన్ బేకర్.
- హాలీవుడ్ సమాచారం ప్రకారం.. 1954లో వాల్ట్ డిస్నీ (అమెరికన్ యానిమేటర్, వాయిస్ యాక్టర్, ప్రొడ్యూసర్)కి నాలుగు ఆస్కార్ అవార్డులు వచ్చాయి. కానీ ఇవి ఒకే సినిమాకు రాలేదు.
- 1974లో అమెరికన్ ఫిల్మ్ మేకర్ ఫ్రాన్సిస్ ఫోర్డ్ కొప్పోల ‘ది గాడ్ ఫాదర్ 2’ చిత్రానికి మూడు ఆస్కార్‌లు (బెస్ట్ పిక్చర్, డైరెక్టర్, అడాప్టెడ్ స్క్రీన్ ప్లే) గెలుచుకున్నారు.
- బ్రాడీ కార్బెట్ తెరకెక్కించిన ‘ద బ్రూటలిస్ట్’ చిత్రానికి ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్న అడ్రియన్ బ్రాడీకి ఇది రెండో ఆస్కార్. 2002లో రోమన్ పొలాన్ స్కీ దర్శకత్వంలో తెరకెక్కిన ‘పియానిస్ట్’కు అతి పిన్న వయస్కుడిగా తొలిసారి ఆస్కార్ అందుకున్నారు.
- ఉత్తమ కాస్ట్యూమ్ డిజైన్ పాల్ తేజ్వెల్ (విక్‌డ్) ఈ విభాగంలో ఆస్కార్ అవార్డు అందుకున్న తొలి నల్ల జాతీయుడిగా నిలిచారు.
- ‘ఐయామ్ స్టిల్ హియర్’ 97 ఏళ్ల ఆస్కార్ చరిత్రలో ఉత్తమ విదేశీ చిత్రం విభాగంలో అవార్డు సాధించిన తొలి బ్రెజిల్ సినిమాగా నిలిచింది. వాల్టర్ సాల్లెస్ ఈ సినిమాకు దర్శకుడు. కథ రాసిన రూబెన్స్ నిర్మించారు. ఈ సినిమాలోని ప్రధాన పాత్ర యూనిస్ పైవాగా బ్రెజిలియన్ నటి ఫెర్నాండా టోర్రెస్ నటించారు. అదృశ్యమైన భర్త కోసం ఓ మహిళ చేసే అసాధారణ పోరాటం నేపథ్యంలో ఈ చిత్రం సాగుతుంది.
- ‘నో అదర్ ల్యాండ్’ పాలస్తీనా–ఇజ్రాయెల్‌కు చెందిన నలుగురు బాసెల్ అడ్రా, హమ్దాన్ బల్లాల్, యువల్ అబ్రహం, రాచెల్ స్జోర్ సంయుక్తంగా దర్శకత్వం వహించిన చిత్రం. పాలస్తీనా ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని ఆపేందుకు సరైన చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రపంచాన్ని కోరుతున్నట్లుగా ఈ వేదికపై అడ్రా మాట్లాడారు.
- హాలీవుడ్ నటి డారిల్ హన్నా ఆస్కార్ వేదికపై నుంచి ఉక్రెయిన్‌కు మద్దతు ప్రకటించారు. ఫిల్మ్ ఎడిటింగ్ విభాగంలో అవార్డును ప్రదానం చేయడానికి వచ్చిన ఆమె.. యుద్ధంలో ఉక్రెయిన్ విజయం సాధించాలని ఆకాంక్షించారు.
- భారత్ తరఫున ఆస్కార్ నామినేషన్ పొందిన లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ ‘అనూజ’ చిత్రానికి అవార్డు దక్కలేదు. ఈ విభాగంలో ‘ఐ యామ్ నాట్ ఎ రోబోట్’కు అవార్డు లభించింది.

**తెలంగాణ వాసి**

- ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్ పురస్కారం పొందిన ‘డ్యూన్ 2’ చిత్రం వీఎఫ్ఎక్స్ టీమ్ లో తెలంగాణకు చెందిన వ్యక్తి ఉండటం విశేషం. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురం గ్రామానికి చెందిన ఎడ్ల సుమంత్ రెడ్డి ఈ చిత్రానికి ఆరు క్యారెక్టర్లను డిజైన్ చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆయన్ను అభినందించారు.

**మొదటి ట్రాన్స్‌జెండర్**

- అండర్ వరల్డ్ డ్రగ్స్ నేపథ్యంలో సాగే ‘ఎమిలియా పెరెజ్’ చిత్రంలో కార్లా సోఫియా గాస్కాన్ నటించారు. ఈ ఏడాది ఆస్కార్ బరిలో నిలిచిన మొదటి ట్రాన్స్‌జెండర్ ఆమె. ఎమిలియా పెరెజ్ ప్రధాన పాత్రలో నటించిన కార్లా సోఫియా ఆస్కార్‌కు నామినేట్ అయిన మొట్టమొదటి బహిరంగ లింగమార్పిడి వ్యక్తి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.
- 1968 తర్వాత సంగీత నేపథ్యం ఉన్న రెండు సినిమాలు విక్‌డ్, ఎమిలియా పెరెజ్ ఆస్కార్‌కు నామినేట్ అయ్యాయి. ఆస్కార్ చరిత్రలో రెండు మ్యూజికల్ బ్యాక్ డ్రాప్ ఉన్న చిత్రాలు 10 లేదా అంతకంటే ఎక్కువ కేటగిరీల్లో నామినేట్ కావటం ఇది రెండోసారి.
- ఉత్తమ దర్శకుడు, రచనా విభాగంలో నామినేట్ కాకుండా 10 కేటగిరీల్లో నామినేషన్లు అందుకున్న మొదటి చిత్రంగా విక్‌డ్ రికార్డు సృష్టించింది.
- ఎమిలియా పెరెజ్ సినిమాను జాక్వెస్ ఆడియార్డ్ తెరకెక్కించారు.
- పరిస్థితుల కారణంగా ట్రాన్స్‌జెండర్‌గా మారిన ఓ డ్రగ్స్ లార్డ్ అనుభవాల్ని తెరపై ఆవిష్కరించారు. దీంతో దర్శకుడి విభాగంలో ఆయన నామినేట్ అయ్యారు.
- మొత్తం నామినేషన్ల రేసులో ఎమిలియా పెరెజ్ 13 విభాగాల్లో ముందంజలో ఉంది.
- ఉత్తమ సహాయనటుడి విభాగంలో కీరన్ కల్కిన్ (ది రియల్ పెయిన్), జెరీమీ స్ట్రాంగ్ (ది అప్రెంటిస్) మొదటిసారి ఆస్కార్ నామినేషన్ పొందారు.
- అమెరికన్ రికార్డు ప్రొడ్యూసర్– కంపోజర్ క్విన్సీ జోన్స్‌తో పాటు పలువురు ప్రముఖులకు ఆస్కార్ నిర్వాహకులు నివాళులు అర్పించారు.
- ఇటీవల మరణించిన ప్రముఖ హాలీవుడ్ నటుడు హాక్‌మాన్ గురించి మెమోరియం సెగ్మెంట్‌లో అమెరికన్ యాక్టర్, ప్రొడ్యూసర్ మోర్గాన్ ఫ్రీమన్ మాట్లాడారు.
- పాప్‌సింగర్, నటి సెలీనా గోమెజ్ గులాబీ గౌనులో వచ్చారు. ఈ గౌనును దాదాపు 16 వేల క్రిస్టల్స్‌తో రూపొందించారు.

**అనంతారపు కృష్ణయ్య**
**డైరెక్టర్, శ్రీసాయి కోచింగ్ సెంటర్**
**కోదాడ**
**9948750605**



## మాదిరి ప్రశ్నలు

1. **ఆస్కార్ అవార్డులకు సంబంధించిన సరైన వాక్యాలు ఏవి?**
   ఎ) ఆస్కార్ అవార్డులు ప్రదానం చేయడానికి ఐదు విభాగాల్లో 1927లో ది అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ అండ్ సైన్సెస్ సంస్థ ఏర్పడింది.
   బి) 1929 నుంచి చలనచిత్ర రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన వారికి ‘ది అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ ఆర్ట్ సైన్సెస్’ పేరిట పురస్కారాలు ఇవ్వడం ప్రారంభించారు
   సి) తొలి ఉత్తమ చిత్రం ‘ఓపెన్ హైమర్’ ఎంపికైంది
   డి) పైవన్నీ సరైనవే
2. **2025 ఆస్కార్‌కు సంబంధించి సరైన వాక్యాలు ఏవి?**
   ఎ) 97వ ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం అమెరికా లాస్ ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో జరిగాయి
   బి) ఈ కార్యక్రమానికి ‘కానన్ ఓబ్రియాన్’ వ్యాఖ్యాతగా వ్యవహరించారు
   సి) ఆస్కార్ వేదికపై దర్శకుడు సీన్ బేకర్, ఉత్తమ చిత్రం, దర్శకుడు, స్క్రీన్‌ప్లే, ఎడిటింగ్ విభాగాల్లో ఒకేసారి నాలుగు అవార్డులు గెలుచుకొని చరిత్ర సృష్టించారు
   డి) పైవన్నీ సరైనవే
3. **ఆస్కార్‌కు సంబంధించి సరైన వాక్యాలు ఏవి?**
   1. ఉత్తమ చిత్రం ‘అనోరా’
   2. ఉత్తమ నటుడు అడ్రియన్ బ్రాడీ (ది బ్రూటలిస్ట్)
   3. ఉత్తమ నటి మైకీ మ్యాడిసన్ (అనోరా)
   4. ఉత్తమ దర్శకుడు సీన్ బేకర్ (అనోరా)

   ఎ) 1, 2　　బి) 1, 3, 4
   సి) 2, 3, 4　　డి) 1, 2, 3, 4
4. **రెండో సారి ఆస్కార్ అందుకున్న వారు ఎవరు?**
   ఎ) అడ్రియన్ బ్రాడీ
   బి) మైకీ మ్యాడిసన్
   సి) సీన్ బేకర్
   డి) జో సల్దానా
5. **భారత్ తరఫున ఆస్కార్ నామినేషన్ పొందిన లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్?**
   ఎ) ది ఎలిఫెంట్
   బి) డ్యూన్ 2
   సి) స్లేవరీ చిల్డ్రెన్
   డి) అనూజ
6. **కాస్ట్యూమ్స్ డిజైన్ విభాగంలో ఆస్కార్ అందుకున్న తొలి నల్ల జాతీయుడు ఎవరు?**
   ఎ) పాల్ తేజ్వెల్　　బి) బాసెల్ అడ్రా
   సి) రూబెన్స్　　డి) వాల్టర్ సాలెస్
7. **బాసెల్ అడ్రా, హమ్దాన్ బల్లాల్, యువల్ అబ్రహం, రాచెల్ స్జోర్ ఎవరు?**
   1. వీరు దర్శకత్వం వహించిన ‘నో అదర్ ల్యాండ్’ సినిమా బెస్ట్ డాక్యుమెంటరీ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో ఆస్కార్–2025 గెలుచుకుంది
   2. పాలస్తీనా ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని ఆపేందుకు సరైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆస్కార్ వేదికగా ప్రపంచాన్ని కోరారు

   ఎ) 1　　బి) 2
   సి) ఏదీకాదు　　డి) 1, 2
8. **అదృశ్యమైన భర్త కోసం ఓ మహిళ చేసే పోరాటం నేపథ్యంతో రూపొందించగా ఆస్కార్–2025 గెలుచుకున్న చిత్రం?**
   ఎ) ఎమిలియా పెరెజ్
   బి) విక్‌డ్
   సి) అయామ్ నాట్ ఏ రోబోట్
   డి) ఐయామ్ స్టిల్ హియర్
9. **రష్యా–ఉక్రెయిన్ యుద్ధంలో ఉక్రెయిన్ విజయం సాధించాలని ఆస్కార్ వేదికపై అభిప్రాయం వెలిబుచ్చిన హాలీవుడ్ నటి?**
   ఎ) హమ్దాన్ బల్లాల్
   బి) డారిల్ హన్నా
   సి) జెరీమీ స్ట్రాంగ్
   4) కీరన్ కల్కిన్

**సమాధానాలు**

1–డి, 2–డి, 3–డి, 4–ఎ, 5–డి, 6–ఎ, 7–డి, 8–డి, 9–బి.